క్లుప్తంగా

గ్రంధిని కలిసిన కొట్టు



మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్‌తో మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

భీమవరం: ప్రభుత్వ మాజీవిప్, భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

ఆల్ ఇండియా ఫెన్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: ఆల్ ఇండియా ఫెన్సింగ్ పోటీలకు భీమవరం పట్టణంలోని సీఎస్ఎన్ డిగ్రీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ సకుమళ్ల సత్యనారాయణ చెప్పారు. పోటీలకు ఎంపికైన వై.మేఘన సాయిదుర్గ, జె.రమ్య, జె.కల్యాణి, ఎస్‌కే షీమ, టీజెఎస్ఎన్‌డీ భవాని, డి.సింధు, ఎ.వెంకటరమణలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ శుక్రవారం కళాశాలలో అభినందించారు. ఎంపికైన విద్యార్థులు జమ్ము అండ్ కశ్మీర్‌లో నిర్వహించే ఆల్ ఇండియా ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

అగ్నిమాపక కేంద్రం తనిఖీ



అగ్నిమాపక కేంద్రం వద్ద గౌరవ వందనం స్వీకరిస్తున్న అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు

భీమవరం: స్థానిక అగ్నిమాపక కేంద్రాన్ని శుక్రవారం అగ్నిమాపకశాఖ అడిషనల్ డైరెక్టర్ జి.శ్రీనివాసులు తనిఖీ చేశారు. సాధారణ వార్షిక తనిఖీల్లో భాగంగా కేంద్రంలోని అగ్నిమాపక శకటాలు, కేంద్రంలోని వసతులు, రికార్డులతను పరిశీలించారు. ముందుగా అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులకు అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బంది గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ బి.శ్రీనివాస్, ఏడీఎఫ్ఓ సీహెచ్ సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులతో గ్రామాభివృద్ధి



గ్రామ సభలో మాట్లాడుతున్న ఓమేగారాజు

ఉండి: గ్రామీణ ఉపాధి హామీ పనులు ఏ గ్రామంలో ఎంత ఎక్కువగా జరిగితే అంత ఎక్కువగా ఆయా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఉపాధి హామీ టీఏ లంకపల్లి ఓమేగారాజు అన్నారు. శుక్రవారం ఉండిలో ఉపాధిహామీ పనుల గుర్తింపు,అంచనాల తయారీపై రెండవ దఫా గ్రామ సభను గ్రామ సర్పంచ్ కమతం సౌజన్యబెనర్జీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.45 లక్షల విలువైన 64 పనులను గుర్తించి అంచనాలు తయారు చేశారు. అలాగే రెండు పశువుల షెడ్లు నిర్మించేందుకు వాటిని గుర్తించినట్లు తెలిపారు.

వరద బాధితులకు సాయం



రూ.లక్ష చెక్కును కలెక్టర్‌కు అందిస్తున్న దృశ్యం

భీమవరం: వరద బాధితుల సహాయం కోసం భీమవరం వెస్ట్‌బెర్రీ స్కూల్ విద్యార్థులు రూ.లక్ష విరాళాలు సేకరించారు. ఈ విరాళాల చెక్కును ప్రిన్సిపల్ సారా స్మిత, డైరెక్టర్ ఎన్.మహేష్ శుక్రవారం భీమవరం కలెక్టరేట్‌లో కలెక్టర్ సీహెచ్ నాగరాణికి అందించారు.

పోలీసుల పేరు చెప్పి డబ్బు వసూలు చేస్తే కఠిన చర్యలు

మొగల్తూరు: పోలీసులు పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి.వాసు హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు ఏఎస్సై భాస్కరరెడ్డి పేరుతో డబ్బులు ఫోన్‌పే ద్వారా వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పోలీసులు పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్టుగా తెలిసిందని దీనిపై విచారణ చేస్తున్నామన్నారు. ఏఎస్సైభాస్కరరెడ్డి అనే పేరు ఉన్న వ్యక్తి ఇక్కడ విధులు నిర్వహించలేదని ప్రజలు ఎవ్వరూ నమ్మి మోసపోవద్దని సూచించారు.

అధ్వానంగా క్రీడా ప్రాంగణాలు

ఆటలాడుకునేందుకు అనువుగా లేవంటున్న విద్యార్థులు



ఆకివీడు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పచ్చిక బయళ్లను తలపిస్తున్న క్రీడా ప్రాంగణం

ఆకివీడు: సర్కారు బడుల్లోని క్రీడా ప్రాంగణాలు పచ్చిక బయళ్లను తలపిస్తున్నాయి. పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలున్నప్పటికీ ఆటలాడేందుకు అనువుగాలేవు. వర్షం వస్తే ఆట స్థలం జలమయమవుతుంది. వర్షం వెలిస్తే క్రీడా ప్రాంగణం బురదమయమవుతుంది. కొన్ని పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలే లేవు. మరి కొన్నింటిలో అతి చిన్న జాగాతో ఆటస్థలం ఉంది. నియోజకవర్గంలోని పలు జెడ్పీ స్కూళ్ళలోని విద్యార్థులు నిత్యం క్రీడల్లో శిక్షణ పొందితే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా కారులుగా ఎదిగే అవకాశం ఉంది. ఇప్పటికే పలు పాఠశాలల్లోని విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్నారు. అయితే వీరికి మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. గత ప్రభుత్వంలో క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ఆడుదాం ఆటలు అంటూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపారు. ప్రస్తుతం పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలలోకి విద్యార్థులు వెళ్లాలంటేనే భయమేస్తుంది. క్రీడా ప్రాంగణాలు పచ్చికబైళ్లుగా, చిట్టడవులుగా ఉన్నాయి. పాములు, పురుగు, పుట్ర ఉంటుందనే భయంతో ఆటలాడుకునేందుకు వెళ్లలేకపోతున్నారు.

గుంతలతో ఇబ్బంది

ఉండి నియోజకవర్గంలో 36 జెడ్పీ ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిలో కొన్నింటికి క్రీడా ప్రాంగణాలున్నప్పటికీ అవి పచ్చికబైళ్లుగా ఉన్నాయి. మరి కొన్ని గుంతలు గుంతలుగా ఉన్నాయి. ఆటలకు అనువుగా లేవని విద్యార్థులు వాపోతున్నారు. మండలంలోని ఆకివీడు జెడ్పీ బాలుర హైస్కూల్, చినకాపవరం, పెదకాపవరం, సిద్ధాపురం, కాళ్లమండలంలోని కాళ్ళ, కోపల్లె, ఉండి మండలంలోని ఉండి, ఎన్నార్పీ అగ్రహారం, ఉణుదుర్రు, చెరుకువాడ, ఎన్నార్పీ అగ్రహారం, పాలకోడేరు మండలంలోని పాలకోడేరు, గరగపర్రు, శృంగవృక్షం, గొరగనమూడి గ్రామంలోని స్కూళ్లలోని క్రీడా ప్రాంగణాలు అధ్వానంగా ఉన్నాయని ఆయా పాఠశాలల విద్యార్థులు వాపోతున్నారు.

పీడీలు లేరు, పీఈటీలు రారు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో క్రీడా పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. పీఈటీలకు పీడీలుగా పదోన్నతి పొందిన వారున్నారు. పీడీ పోస్టులు, పీఈటీ పోస్టులు చాలా ఖాళీలున్నాయి. దీంతో విద్యార్థులకు క్రీడల్లో మెళకువలు పొందేందుకు అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

నియోజకవర్గంలో పరిస్థితి ఇలా

మండలం	జెడ్పీ స్కూళ్లు	క్రీడా ప్రాంగణాలు లేనివి	ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టులు
ఆకివీడు	9	3	2
ఉండి	7	1	2
కాళ్ల	7	2	1
పాలకోడేరు	11	1	2

త్వరలో నిధుల మంజూరు

పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పనకు రెండు మూడు రోజుల్లో నిధులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. స్టేషనరీ నిధులతో అవసరమైన చోట క్రీడా ప్రాంగణాల్ని అభివృద్ధి చేస్తాం. విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు ఇబ్బందిగా ఉంది. తల్లిదండ్రుల కమిటీల ప్రోత్సాహంతో అభివృద్ధి చేసుకోవచ్చు.

– సీతారామయ్య, ఎంఈఓ–2, ఆకివీడు

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం



జిల్లా అధ్యక్షుడు ప్రసాదరాజు, మాజీ మంత్రులు కారుమూరి, కొట్టులను సత్కరిస్తున్న పీవీఎల్, నాయకులు

కాళ్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ప్రతి నాయకుడికీ, కార్యకర్తకూ అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మండలంలోని పెదఅమిరం పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జీ పీవీఎల్‌నర్సింహరాజు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు ,కొట్టు సత్యనారాయణలను పుష్పగుచ్ఛాలు ఇచ్చి శఖులువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గూడూరి ఉమాబాల, ఉండి మండల పార్టీ కన్వీనర్ పీవీఆర్‌కే ఆంజనేయరాజు, వేగేశ్న జయరామకృష్ణంరాజు, గణేశ్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా పశు గణన



మల్లేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న పశు సంవర్ధక శాఖ సిబ్బంది

ఆకివీడు: పశు గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు మల్లేశ్వరరావు చెప్పారు. స్థానిక ఏడీ కార్యాలయంలో శుక్రవారం పశుగణనపై ఆకివీడు, కాళ్ల మండల పశు సంవర్ధక శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ప్రతీ పశువును, జంతువును లెక్కించాలని సూచించారు. పశు గణనతో పశువుల అభివృద్ధికి, వాటి ఆరోగ్య భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక యాప్ ద్వారా పశు గణన విజయవంతంగా నిర్వహించాలన్నారు. తొలుత మండలానికి ఇన్‌చార్జి ఏడీగా వచ్చి మల్లేశ్వరరావుకు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పశు సంవర్ధక శాఖ వైద్యురాలు భార్గవి సత్య, సిబ్బంది పాల్గొన్నారు.

పంట కాలువలను ఆధునీకీకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సహాయ కార్యదర్శి సూర్యనారాయణ రాజు

పెనుగొండ: పంటకాలువలను ఆధునీకీకరించి పూర్తి స్థాయిలో రైతులకు సాగు నీరు అందించాలని రైతు సంఘ జిల్లా సహాయ కార్యదర్శి ఇందుకూరి సూర్యనారాయణ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం వల్లూరు సంతమార్కెట్ వద్ద రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికల్లో అనుభవం కలిగిన నాయకులను ఎన్నుకొంటే రైతులకు మంచి జరుగుతుందన్నారు. పంట కాలువలను ఆధునికీకరించే సమయంలో లోతుగా తవ్వకుండా కాలువ గట్టును పటిష్ట పరచాలని సూచించారు. మట్టిని లోతుగా తవ్వడం వల్ల పంట భూములు మెరకగా మారి, నీరు వెళ్లే పరిస్థితి ఉండదన్నారు. దీంతో రైతులు ఇంజిన్లతో నీటిని తోడుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా కాలువల్లోకి ప్లాస్టిక్ వ్యర్థాలు, పంట కాలువల్లోనూ మురుగుకాలవల్లోనూ పేరుకుపోవడంతో నీరు ముందుకు సాగక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటకాలువల నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వల్ల శివారు ప్రాంతాలకు నీరు చేరుకోవడం కష్టసాధ్యంగా ఉందన్నారు. కార్యక్రమంలో రైతులు పిల్లి శ్రీరాములు, చిట్టూరి వెంకట సుబ్రహ్మణ్యం, బోళ్ల మరియా, బోళ్ల లవకుమార్, తాళం సుబ్బారావు, కేతా రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చిత్రలేఖనం పోటీలు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో కనుమూరు వెంకట రామకృష్ణంరాజు

యలమంచిలి: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యూటీఎఫ్) స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం బొంద రత్నరాజు స్మారక చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. మండలంలోని 11 హైస్కూల్స్‌లో ఈ పోటీలు నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో 70 మంది, ప్రాథమికోన్నత స్థాయిలో 90 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభ కనపరిచారు. యలమంచిలి తాళ్లూరి నారాయణస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను ఎంఈఓ కనుమూరు వెంకట రామకృష్ణంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ విద్యార్థులకు ఈ రకమైన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ విజేతలకు మండల మహాసభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు గుత్తిందీవి శ్రీనివాసరావు, కార్యదర్శులు పంతం రామ్మూర్తినాయుడు, దొమ్మేటి చంద్రశేఖరరావు, బూరగడ్డ శైలజ, కందాళం విజయమోహన్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నంపై కేసు

కాళ్ల: పాతగొడవలను నేపథ్యంలో యువకుడిపై దాడి చేసిన సంఘటనపై కాళ్ల పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం కాళ్లగ్రామానికి చెందిన కొల్లి సాయిరాజేష్‌పై అదే గ్రామానికి చెందిన నాగవరప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు యువకులు బీరు సీసాతో దాడి చేశారని, తెలిపారు. ఈ దాడిలో సాయిరాజేష్ మెడపై తీవ్ర గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని భీమవరం కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు.

ముగిసిన ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్



స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న అర్జీదారులు

పాలకోడేరు: మండల వ్యాప్తంగా ఈనెల 22 నుంచి నిర్వహిస్తున్న ఆధార్ ప్రత్యేక డ్రైవ్ క్యాంపులు శుక్రవారంతో ముగిసినట్లు ఎంపీడీఓ వి.రెడ్డియ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ క్యాంపులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని చెప్పారు. గతంలో ఉన్న ఆధార్ కార్డులలో తప్పులు ఉంటే సరిచేసుకునేందుకు చక్కగా ఉపయోగపడిందన్నారు.

చిన్నారులకు దంత పరీక్షలు

పాలకొల్లు సెంట్రల్: యునైటెడ్ కాపు క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత పరీక్షల అవగాహనా సదస్సు నిర్వహించారు. స్థానిక బ్రాడీపేట బైపాస్ రోడ్డులో చాతుర్య పాఠశాల నందు డాక్టర్ పెనుమాక బార్గవి సాయిశ్రీ చిన్నారులకు దంత పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు టూత్ బ్రష్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహనరావు, అధ్యక్షుడు జక్కంపూడి మదన్ తదితరులు పాల్గొన్నారు.

దెయ్యాలతిప్పలో సమస్యలను పరిష్కరించాలి

భీమవరం అర్బన్: మండలంలోని దెయ్యాలతిప్ప గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భీమవరం మండలలోని దెయ్యాలతిప్ప గ్రామంలో శుక్రవారం గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఫిల్టర్ చేయకుండా కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నారని దీంతో గ్రామస్తులు అనేక వ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోడ్లు కూడా లేవని రాత్రులు వీధిలైట్లు వెలగడం లేదని దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోతురాజు, పుణ్యవతి, దొడ్డి మేరమ్మ, మోరాళ్ల రాజేశ్వరి, తానేటి మార్తమ్మ, దొడ్డి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

భీమవరం: జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ భూ రీ–సర్వే గ్రామ సభల్లో రైతాంగం ఇస్తున్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు శుక్రవారం జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు చింతకాయల బాబురావు, చీర్ల పుల్లారెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం కూటమి పార్టీలు గత ప్రభుత్వం భూ సర్వే వైఫల్యాలను బూచిగా చూపించి రైతాంగంలో మరింత గందరగోళాన్ని సృష్టించి ఎన్నికల్లో ప్రయోజనం పొందిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్వే ప్రాధాన్యత రెవెన్యూ గ్రామసభలపై ముందుగా రైతులుకు సంపూర్ణ అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతాంగానికి భూ రీ–సర్వే విధానాల్ని స్పష్టం చేయాలని, రైతుల భూమి హక్కులు కాపాడాలని కోరారు.

రేపు సహస్రగళ హనుమాన్ చాలీసా పారాయణం

ఉండి: విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి విభాగ్ ఆధ్వర్యంలో పెదపుల్లేరులో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సహస్ర గళ హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యుడు నల్లా సత్యకృష్ణ కిరణ్‌ప్రసాద్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. షష్టమ వార్షికోత్సవాన్ని పెదపుల్లేరు సత్తెమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

మహిళలు దాడులపై అప్రమత్తంగా ఉండాలి



పీఎస్ఎం స్కూల్లో మాట్లాడుతున్న సీఐ అప్మాదున్నీసా

భీమవరం: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని జిల్లా మహిళా పోలీస్ స్టేషన్, విజ్ఞానవేదిక సేవా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం భీమవరం పట్టణంలోని పొట్టి శ్రీరాములు మునిసిపల్ గరల్స్ హైస్కూల్లో విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎండీ అప్మాదున్నీసా మాట్లాడుతూ ఇటీవల బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ మెసేజ్‌లు, వాట్సాప్, ఫేస్‌బుక్‌ల ద్వారా పరిచయాలు పెంచుకుని బాలికలు మహిళలను మాయమాటలతో లోబరుచుకుని మోసాలు, అత్యాచారాలు చేస్తున్నారన్నారు. అనుమానస్పద వ్యక్తులు తారసపడినపుడు పోలీస్‌లకు సమాచారం అందించాలని అప్మాదున్నీసా తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం మాదవీలత, విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షుడు అల్లు శ్రీనివాస్, మానవతా సంస్థ భీమవరం అధ్యక్షుడు పెన్మెత్స రామ్మోహనవర్మ, సునీత, చిట్టికుమారి తదితరులు పాల్గొన్నారు.

రీ-సర్వేతో భూ సమస్యల పరిష్కారం



గరగపర్రులో మాట్లాడుతున్న తహసీల్దార్ భారతి విజయలక్ష్మి

పాలకోడేరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూసర్వే గ్రామ సభ శుక్రవారం పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో నిర్వహించారు. తహసీల్దార్ నడింపల్లి భారతి విజయలక్ష్మి హాజరై భూమికి సంబంధించిన ఏదైనా సమస్య ఉన్నట్లయితే ఈ రీసర్వే ద్వారా చక్కటి పరిష్కార మార్గాన్ని పొందవచ్చన్నారు. అనంతరం గ్రామస్తులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలు రూపంలో ఇవ్వాలని కోరగా 24 అర్జీలు అందాయని ఆమె తెలిపారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ తమకు అందిన ప్రతి అర్జీని కుణ్ణంగా పరిశీలించి తగిన పరిష్కారం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కె.రాఘవమూర్తి, వీఆర్వో ఎ.కృష్ణంరాజు, సర్వేయర్ కె.సింహాద్రికాశి, సచివాలయ సెక్రటరీ లక్ష్మీ ప్రశాంతి, ఉపసర్పంచ్ తోకల సునీతరాణి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



దొడ్డనపూడిలో విచారణ జరుపుతున్న ఏపీడీ సుజాత

కాళ్ల: ఉపాధిహామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ అవకతవకలకు పాల్పడుతున్నారని గ్రామస్థుల ఫిర్యాదుపై ఎన్ఆర్ఈజీఎస్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.సుజాత దొడ్డనపూడిలో శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న దుర్గాభవానీ ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడుతున్నారని వేతనదారులకు తక్కువ సంఖ్యలో పని కల్పించడం, పని కోరిన వారికి పనులు కల్పించకపోవడం, పనులు చేయకపోయినా బినామీ మస్తర్లు వేయడం వంటి తదితర అంశాలపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌కి గ్రామస్తులు లికితపూర్వకంగా ఫిర్యాదు చేసారన్నారు.ఈ విషయమై క్షేత్రస్థాయి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న వారితో మాట్లాడి వివరాలను సేకరించామన్నారు.దీనిపై పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులుకు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.స్వాతీ, నరసాపురం ఏపీఓ వై.శ్రీనివాసరావు, ఎన్ఈఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ బి.రమేష్, ఎస్.రాధ, పంచాయితీ కార్యదర్శి ఎ.పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

అయోడైజ్డ్ సాల్ట్‌నే వాడాలి



అయోడైజ్డ్ సాల్ట్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పీబీవీఎల్ సరోజిని

వీరవాసరం: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భీమవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న వీరవాసరం మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం అయోడైజ్డ్ సాల్ట్ వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పిబివిఎల్ సరోజిని అయోడైజ్డ్ సాల్టు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. మనం తీసుకునే ఆహారంలో చాలా తక్కువ మోతాదులో అయోడిన్ లభిస్తుందని కనుక అయోడైజ్డ్ సాల్ట్ వాడటం వలన శరీరంలో అయోడిన్ లోపాన్ని నివారించవచ్చునని ఆమె చెప్పారు. సాల్ట్‌ను మూత గట్టిగా ఉన్న డబ్బాలలో మాత్రమే నిల్వ చేసుకోవాలని, వంట చివరిలో మాత్రమే సాల్ట్ వాడటం వల్ల అయోడిన్ నష్టపోకుండా మనకు అందుతుందని తెలిపారు. అయోడిన్ లోపం వలన పిల్లలలో బుద్ధిమాంద్యం వస్తుందన్నారు. అందువల్ల గర్భిణిలంతా తప్పనిసరిగా అయోడైజ్డ్ సాల్ట్ మాత్రమే వినియోగించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బి.సత్యవతి, జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దళితవాడల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నన్నేటి పుష్పరాజ్

కాళ్ల: రాష్ట్రంలోని దళితవాడల్లో కనీస సౌకర్యాలు లేక దళితులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మాలమహానాడు రాష్ట్రాధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మేకలదిబ్బలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితవాడల్లో అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని కనీసం రోడ్డు మంచినీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దళితవాడల్లో ఎస్సీ కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రానున్న రోజుల్లో మాలమహానాడు కమిటీలు బలోపేతం దిశగా పయనిస్తామన్నారు. కార్యక్రమంలో నేతల సువర్ణరాజు, ఇంటి సుందర్‌కుమార్, చిగురుపాటి రాజేష్, తొర్లపాటి భాగ్యరాజ్, మేడిది సాయిజగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భీమవరం బ్రాంచ్ (49620)
డి.నెం.4-1-1, హోటల్ సరోవర్ కాంప్లెక్స్, జె.పి.రోడ్డు, భీమవరం, ప.గో.జిల్లా, ఆం.ప్ర-534202. ఫోన్ : 91375 49620
ఇ-మెయిల్ : ubin0549622@unionbaknofinda.bank

స్వాధీనతా ప్రకటన (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

[illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమవరం బ్రాంచ్ (49620) [illegible] తేది.02.01.2024 న డిమాండ్ నోటీసు జారీ [illegible] ఋణగ్రహీత : శ్రీ కల్లేపు రమేష్, [illegible] 27-4-95, [illegible] భీమవరం-534202. [illegible] రూ.15,71,309.19 పై [illegible] 60 రోజులలోగా [illegible]

[illegible] సెక్షన్ 13(4) [illegible] తేది.21.10.2024 తేదిన స్వాధీనం చేసుకున్నారని [illegible]

[illegible] రూ.15,71,309.49 పై [illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమవరం బ్రాంచ్ (49620) [illegible]

[illegible] సెక్షన్ 13 [illegible]

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] డోర్ నెం.15/207-1, ఆర్.ఎస్.నెం.207/7,8,9 [illegible] 1648.80 [illegible] 51.82 [illegible] 1050 [illegible] 2 బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.4 మరియు 80 [illegible] కార్ పార్కింగ్ మరియు 20 [illegible] శ్రీ కల్లేపు రమేష్ గారికి చెందినది. మొత్తం స్థలం యొక్క హద్దులు : తూర్పు : [illegible] పడమర : రోడ్డు - 50-00 [illegible] ఉత్తరం : [illegible] - 269.00 [illegible] దక్షిణం : [illegible] - 269.00 [illegible] ఫ్లాట్ యొక్క హద్దులు : తూర్పు : [illegible] పడమర : [illegible] ఉత్తరం : లిఫ్ట్, [illegible] దక్షిణం : [illegible]

తేది : 21.10.2024 స్థలం : భీమవరం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా